REGD NO. A. 18 విడిప్రతి 0-20 న. పై. 24-5-63 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 21

## శ్రీ ఇబ్రహీం మంత్రిత్వం

ఆచార్య కృపలానీతో అమ్రోహాలో ఓడిపోయిన కేంద్రమంత్రి శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రహీం ఇప్పుడు మంత్రిత్వానికి రాజీనామా ఇవ్వవలెనా? లేదా? అనే చిక్కుప్రశ్న ఒకటి పుటయించింది. రాజ్యాంగరీత్యా అవసరంలేదు. కాని నైతికంగా రాజీనామా యివ్వడం కనీసధర్మం. ముస్లిం లీగ్‌నుగూడా ఢీకొని గెలిచిన ఇబ్రహీం రాజకీయ జీవితంలో తనకు నమ్మతకరంగాని బలవంతపు పోటీలో కలిగిన తొలి పరాజయం యిది. అందువల్ల తాను రాజీనామా నివ్వనవసరంలేదని వారి అభిప్రాయం. కాని ప్రధాని నెహ్రూ ఏవైఖరి అవలంబిస్తారో! ఇప్పుడుగాకపోయినా, తర్వాతనైనా వారు గవర్నరుగా పంపబడవచ్చునని రాజకీయవర్గాలవూహ.

# తెలంగాణాధ్వనికి నెల్లూరులో ప్రతిధ్వని

## ఆ అంధకారపురోజులలో అగ్నిపరీక్షలకు తట్టుకొని నిలచిన తమకు ఆదర్శాలు ప్రబోధింపజేసుకోవలసిన దుర్గతి పట్టలేదని ముఖ్యమంత్రి

### బ్రహ్మయ్య, చెన్నారెడ్డి యువకాంగ్రెస్ నాయకుల విమర్శలు, హెచ్చరికలు

**"ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీకి పోతారు; — రాజ్యాంగనేతగానో, దేశ పాలకుడుగానో పోయే అవకాశం ఏనాడు కలుగుతుందో ఆనాడు పోతారు;"**

**—నెల్లూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు**

పదిరోజులపాటు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, కేంద్రరక్షణ ఉత్పత్తి పరికరాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారలు చేసిన దుమారం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి మౌనాన్ని పటాపంచలు చేసింది. గవర్నరు పదవికి తన్ను ఆహ్వానించారనే వదంతి కేవలం అభూత కల్పనని ఖండిస్తూ; ఇది అపవాదులను నిరంతరం ప్రచారం చేయడానికి కొనసాగుతున్న పుద్యమమంటూ; దానిని దిగజారిన స్థాయిగా పేర్కొన్నారు ముఖ్యమంత్రి. ఇది 'ఆంధ్రప్రభ' హైదరాబాదు విలేఖరికి చెప్పిన వృత్తాంతం.

కాని, తెలంగాణాలో సంజీవయ్య-రఘురామయ్యగారల ధ్వనికి, ముఖ్యమంత్రిగారి ప్రతిధ్వని బహిరంగసభలో వినిపించింది నెల్లూరులోనే. 20 తేది నెల్లూరుజిల్లా యువజన కాంగ్రెస్ మహాసభను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, సంజీవయ్య-రఘురామయ్యగారిలపైని ఆన్యాపదేశంగానే, వారిమీద విరుచుకపడినారు. ఆ చీకటిరోజులలో (స్వాతంత్ర్యోద్యమరోజులని శ్రీ సంజీవరెడ్డి భావం) అగ్నిపరీక్షలకు తట్టుకొని నిలచిన (tested soldiers అన్నారు శ్రీ సంజీవరెడ్డి) తమకు, బ్రిటిష్ వారికొత్తులుగా ఉద్యోగాలను కనిపెట్టుకొని వుండినవారినుండి, కాంగ్రెస్‌లో నిన్ననేడు ప్రవేశించినవారినుండిఆశయాలుప్రబోధింపజేసుకొనవలసిన దుర్గతి పట్టలేదన్నారు. "ఈ బ్రహ్మయ్యకు, ఈ సంజీవరెడ్డికి వీరు ఆశయాలు ప్రబోధిస్తున్నారంటే తలవంచుకొని సిగ్గుపడవలసి వస్తున్నది" అనిగూడా వ్యంగ్యంగా అన్నారు. ఈ అబ్దుల్లాలు, పదవుల ప్రయత్నాలు చాలకాలం వుండవని, దేశాన్ని ఎలా రక్షించుకోవాల అను విషయాన్ని ఆలోచించమని చెప్తున్నానన్నారు. సిలేరు విషయంలో సంజీవయ్య మంత్రాంగ విధానాన్నిగూడా విమర్శించారు.



## 'జాధవీయం' ప్రారంభం

(మా హైదరాబాదు విలేఖరి)

ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాధవ్, పేరుకు పరాయి రాష్ట్రంవాడే అయినా, క్రియకు మాత్రం ఆంధ్రులను మరపించే గ్రూపు రాజకీయ కండూతి వరుడని, యిక్కడి కాంగ్రెస్ వర్గాలలో కొందరు విమర్శిస్తున్నారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యగారి వర్గీయులకు ఆయన పూర్తిగా అనుకూలుడనీ, వారి యెడనే ఆయన అభిమానమనీ, ఆయన యాజమాన్యంలో కాంగ్రెస్ సంస్థా గత యెన్నికలు న్యాయంగా జరుగవని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్యగారు అగ్రనాయకులకు మూడుపేజీల ఆరోపణ లేఖను పంపారట.

**దీక్షతో**
**పనిజేయండి**
**దేశం శక్తి**
**మీపైన**
**ఆధారపడివుంది**

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం విషయంలో శ్రీ జాధవ్‌గారి పక్షపాత ధోరణికి పరిహారంగా, ప్రక్క రాష్ట్రాలైన మైసూరు, మద్రాసులనుండి ఇక్కడి ఎన్నికల పర్యవేక్షణకు జిల్లాకొక పరిశీలకుని, పర్యవేక్షకుని రప్పించాలనీ, రాష్ట్రమంతటా ఎన్నికల పర్యవేక్షణకు ఒక అగ్రనాయ

—కొరకు 6 వ పేజీలో

### రఘురామయ్యమీద చర్యదీసుకోవలసిందిగా ప్రధాని నెహ్రూకు సూచన

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్యగారు ఈ "అవకాశవాదుల"ను ప్రస్తావించి వీరిని పెద్దగా లక్ష్యపెట్టకూడదని, కామెర్లు కమ్మిన దినుకంటే పోతుందని అన్నారు.

ప్రణాళికా మంత్రి శ్రీ కొండూరు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి "రాష్ట్రంనుండి వెళ్లిపోతున్నార"నే ప్రచారాన్ని ప్రస్తావించి, ఇది ప్రజలతో చలగాటమని చెప్తూ, "వాళ్లు (ప్రజలు) కళ్ళు ఎర్రజేసే సమయం వస్తుంది" అని హెచ్చరించారు.

వి. సి. సుబ్బారెడ్డిగారు తన పువన్యాసంలో అవిషయాన్నే ప్రస్తావించలేదు.

జిల్లాయువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడు, రఘురామయ్యగారలను పుద్దేశించి, కొందరు ముఖ్యమంత్రిని దుర్భాషజేస్తూ బాధ్యతారహితంగా మాట్లాడడం పట్ల తాము ఆందోళన చెందుతున్నామని

—కొరకు 6 వ పేజీలో

## ఇండ్లస్థలం అమ్మకం

నెల్లూరు రామమూర్తి నగర్‌లో నాకు సంబంధించిన 150 అంకణముల ఖాళీస్థలం అమ్మబడును,
అంకణము రూ. 110/- లు.

మొత్తం స్థలం రూ. 16,500/- లు.

వివరములకు:-

అల్లారెడ్డి మధుసూదనరెడ్డి,
16/448-25-A, రామమూర్తినగర్ — నెల్లూరు.

## నేషనల్ కాఫీ వర్క్సు

*** ప్రైజు స్కీము ***

H. O : ట్రంకురోడ్డు–నెల్లూరు. (తిప్పరాజువారిసత్రం ఎదురుగా)
బ్రాంచి : స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.

హోటల్ యజమానులు, కాఫీపొడి వినియోగదార్లు ప్రత్యేకంగా ఏమీ చెల్లించనక్కరలేకుండానే గొప్ప ప్రైజులుపొందగలిగే మహత్తరఅవకాశం.

**ప్రైజులు మొత్తం రూ. 7500/- లు. ప్రైజులు 100.**

**ప్రారంభం : 16-2-63 నుండి 12-6-63 వరకు**

| | | | | |
|---|---|---|---|---|
| మొదటి బహుమతి | 1 | ... | ... | రు. 1500/- |
| రెండవ బహుమతులు | 3, | బహుమతి 1-కి | రు. 500/-చొ, | రు. 1500/- |
| మూడవ బహుమతులు | 6, | ,, | రు. 250/-చొ. | రు 1500/- |
| నాలుగవ బహుమతులు | 30, | ,, | రు. 50/-చొ. | రు. 1500/- |
| అయిదవ బహుమతులు | 60, | ,, | రు. 25/-చొ. | రు. 1500/- |

| | | |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | 400 గ్రా. | రు. 3-25 |
| ప్లాంటేషన్ కాఫీపొడి | 400 గ్రా. | రు. 3-00 |
| హోటల్ బ్లెండెడ్ | 400 గ్రా. | రు. 2-75 |

పై రకములు ట్రంకురోడ్డులోను (తిప్పరాజువారి సత్రం యెదురుగా), స్టోన్‌హౌస్‌పేటలో వుండు మా షాపుయందును కొన్నవారికి ప్రతి 100 గ్రాములకు ఒక కూపన్ దొప్పున యివ్వబడును.

16-6-63 తేది ఉదయం ఆదివారము 9 గంటల నుండి ట్రంకురోడ్డులోని మా షాపునందు పెద్దల సమక్షమున ప్రైజులు తీయబడును. వినియోగదారులూ ఉండవచ్చును. ప్రైజు వచ్చినవారు కూపన్ చూపించి ప్రైజు పొందవలెను. ఈ ప్రైజుస్కీముకు సంబంధించిన యావత్తు విషయములలో అన్ని హక్కులు నేషనల్ కాఫీ వర్క్సువారే కలిగియున్నారు.

—నేషనల్ కాఫీ వర్క్సు - నెల్లూరు.

పాఠశాలల వార్షికోత్సవాలు

# పదివేలు ఇచ్చేదాతవుంటే మారెళ్ల స్కూలుకువారిపేరు

## శాసనసభ్యుడు శ్రీ రమణారెడ్డి సూచన

పాఠశాలల వార్షికోత్సవాలకు సంబంధించి మరికొన్ని వార్తలు-

**మారెళ్ల:** హైస్కూలు ప్రథమ వార్షికోత్సవం 7 తేది శ్రీ వల్లభరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. శాసనసభ్యుడు శ్రీ డి. వి. రమణారెడ్డిగారు వ్రాసిన పంచరత్నాలను శ్రీ డి. రాజగోపాలరెడ్డి శ్రావ్యంగా పఠించారు. హెడ్మాష్టరు శ్రీ కె. వి. శేషయ్య పాఠశాల కార్యకలాపాలను నివేదించారు. శ్రీ డి. వి. రమణారెడ్డిగారు మాట్లాడుతూ పరిషత్తుకు చెల్లించవలసిన పదివేల రూపాయలను ఈప్రాంతీయులు చెల్లించలేని పరిస్థితిలో వున్నారని, నెల్లూరు ప్రాంతంలోని ధనికవదాన్యులెవరైనా ముందుకువచ్చి ఆసొమ్ము చెల్లించినచో స్కూలుకు వారిపేరు పెట్టుట ద్వారా కృతజ్ఞత వెల్లడించుకోగలమని చెప్తూ అలాంటివారి సహకారానికై ప్రోత్సహించవలసిందిగా శ్రీ చంద్రశేఖరరెడ్డిని కోరారు. పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ జి. శ్రీరాములు ప్రసంగించారు. అవకాశమున్నంతవరకు ఈ పాఠశాలకు సహాయపడగలమని, వచ్చేఏడు 10వ తరగతిని తప్పక ప్రారంభింపగలమని సుడివిరి. డాక్టరు పి. సత్యనారాయణ బహుమతి ప్రదానం గావించారు. —జి. వి.

**ఆత్మకూరు:** ఆత్మకూరు, వాకిలి కేంద్రముల ప్రాథమికోపాధ్యాయ సంఘముల సంయుక్త వార్షికోత్సవము 11 తేది సమితి అధ్యక్షుడు శ్రీ గంగవరపు తిరుపతినాయుడుగారి అధ్యక్షతన జరిగింది. బి. డి. ఓ. శ్రీ కె. శ్రీనివాసరావు, హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ మునుస్వామి నాయుడు, సీనియర్ డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ డి. వి. రమణయ్యగారలు ప్రసంగించారు. శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించిన సాయంకాలం సమావేశంలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ గంగాల వెంకటరమణారెడ్డి ప్రసంగించారు. కార్యదర్శి వందనసమర్పణం గావించారు.

**ఊళ్లపాళెం:** హైస్కూలు వార్షికోత్సవం కనిగిరి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వై. కృష్ణమూర్తిగారి అధ్యక్షతన 3 తేది జరిగింది. హెడ్మాష్టరు శ్రీ జి. రాధాకృష్ణమూర్తి ప్రసంగించారు. —జి. వి.

**అన్నారెడ్డిపాళెం:** ప్రాథమిక పాఠశాల, సాంఘిక సంక్షేమకేంద్ర వార్షికోత్సవం పరిషత్తుఅధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన 14 తేది జరిగింది. ప్రాంతీయ (అనంతపురం) విద్యాశాఖాధికారి శ్రీ మీర్జా సర్ఫరజ్అలీ, కనిగిరి జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ వై. కృష్ణమూర్తి, పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం, బుచ్చి బి. డి. ఓ. శ్రీ పి. వి. రంగారెడ్డి గారలు ప్రసంగించారు. బుచ్చి సమితిఅధ్యక్షుడు శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డి బహుమతులు పంచారు. —ఎం. సి. కృష్ణరావు.


**కె. బిట్రగుంట:** ప్రాథమికపాఠశాల వార్షికోత్సవం 14 తేది పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ కె. రామభద్రరాజు అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కనుమూరి నరసరాజు 337 మంది విద్యార్థులు, 7 మంది ఉపాధ్యాయులు గలిగి, కొండపి సమితిలోనే పెద్దదైన ఈ పాఠశాలకు తగిన వసతిలేక మూడు షిఫ్టుల జరుగుచున్నదని, ఇది శోచనీయమని, ఇచ్చట మాధ్యమిక పాఠశాల అవసరమని తన నివేదికలో కోరారు. సమితి విద్యావిస్తరణాధికారి శ్రీ కొండపి నారాయణరావు, మువ్వవరం హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ తిర్నాళ్ళమూడి శ్రీరాములు ఎం.ఎ., బి. డి. ఓ. శ్రీ ఎం. నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు. సమితి అధ్యక్షుడు శ్రీ జి. పట్టాభి రామస్వామిచౌదరి బహుమతులు పంచారు. నాటకముల ప్రదర్శనంలో చిన్నపిల్లలకు అంతచక్కని తరిఫీదిచ్చినందుకు ఉపాధ్యాయుడు శ్రీ ఎం. వీరభద్రయ్యను అందరూ అభినందించారు. —సి. నరసింహారావు

**పెలంపల్లె:** వెంకటగిరి సమితిలోని మోపూరు పెలంపల్లి ఎలిమెంటరీపాఠశాల వార్షికోత్సవం 14 తేది శాసనసభ్యుడు శ్రీ అల్లం కృష్ణయ్యగారి అధ్యక్షతన జరిగింది. పంచాయతీఅధ్యక్షుడు శ్రీ బండి నరసారెడ్డి బహుమానాలిచ్చారు. బాపూ చిత్రపటం పూరేగింపు, అల్లూరు సీతారామరాజు నాటిక ప్రదర్శనం గూడా జరిగాయి.


# మీరు చేసేపని ఏదైనా...

## దానిని మీరు భారతదేశాభివృద్ధికి చేస్తూన్నారన్న మాట

మీరు, మీ జీవితం, మీరు చేసే పని – భారతదేశం పటిష్ఠం కావడానికీ, సమర్థతను పెంపొందించుకొనడానికీ చేస్తూన్న కృషిలో ఒక భాగమే. మీరు చేసేపని ఏదైనా సమర్థతతో చేయండి; పని నిలిచిపోవడం, మందగించడం మచ్చుకైనా కనపడరాదు. కృతనిశ్చయులైన మీవంటి లక్షలాది వ్యక్తుల కృషి ఫలితముగానే విజయం సాధించబడుతుంది.



మన దేశాభివృద్ధికీ, దేశ రక్షణకీ

# కృత నిశ్చయముతో పనిచేయండి

DA 63/72


## పంచాంగం

మేనెల 24 తేది మొదలు జూనెల 21 తేది వరకు జ్యేష్ఠమాసము.

### వృష్టి – అర్ఘ – అరిష్ట

ఈ మాసము అనావృష్టియోగములు యిక్కువ. దేశభేదేన ఖండవృష్టి వుండును. ధరలధికముగాయుండును. రోగాది పీడా రిష్ట కలహాది వైషమ్యములు వుండును.

### రోహిణి కార్తె

మేనెల 25 తేది పగలు 2-25 గం.వ రోహిణికార్తె ప్రవేశము.

### ముహూర్తములు

మేనెల 27, 29, 31 తేదీలు ముహూర్త దినములు.

### మేనెల తిథులు

| | | | |
|---|---|---|---|
| 25 శని | తదియ | రా. | 3-20 గం.వ |
| 26 ఆది | చవితి | రా. | 2-02 గం.వ |
| 27 సోమ | పంచమి | రా. | 1-13 గం.వ |
| 28 మంగళ | షష్టి | రా. | 12-54 గం.వ |
| 29 బుధ | సప్తమి | రా. | 1-03 గం.వ |
| 30 గురు | అష్టమి | రా. | 1-40 గం.వ |
| 31 శుక్ర | నవమి | రా. | 2-43 గం.వ |

—సిమ్మగర్తి వెంకటేశ్వరశాస్త్రి.

### గూడూరు డి॥ ము॥ కోర్టులో

E.P. 127 of 62 S.O. 309 of 57

సాగిరాజు సుబ్బరాజు—వాది-(డి. హో.)

బోను వెంగయ్య —ప్రతివాది-(జ. డి.)

యీ నెంబరు షెడ్యూలు దాఖలాస్థిరాస్థి 10-6-63 తేది పై కోర్టు ఆవరణములో డి. ము. గారి వలన పగలు 11 గంటలకు బహిరంగముగా యాలము వేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరుజిల్లా, రాపూరు తా॥, రాపూరు సబ్ రి. డి. ఇలాకాలో చేరిన తొట్లపాళెం గ్రామములో ప్రతివాది హక్కుఅనుభవము గల స్థిరాస్థి షెడ్యూలు:-

పట్టా నెం. 20 రు, సర్వే నెం. 102 రు, విస్తీర్ణం యకరం 5-26 ట్టులో సముద్ధిన సగభాగం యకరం 2-62½ సెంట్లు పల్లమునిమేను. సర్కారుపాటు రూ. 3000/- లు.

—పి. యస్. సదక్ మొహిదిన్, డి. హో. అడ్వకేటు.

